క్లుప్తంగా

మద్దిలో అభిషేక సేవ

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో శనివారం ఆంజనేయస్వామికి అభిషేక సేవ నిర్వహించారు. ఆలయ ముఖ మండపంపై ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. ఆలయానికి వివిధ సేవల రూపేణా రూ.1,66,107 ఆదాయం వచ్చినట్లు ఈవో ఆర్‌వీ చందన తెలిపారు. నిత్యాన్నదాన సత్రంలో సుమారు 1357 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఈవో తెలిపారు.

భక్తుడు పోగొట్టుకున్న ట్యాబ్ అందజేత

భక్తుడికి ట్యాబ్, బ్యాగ్‌ను అందజేస్తున్న సీఐ కృష్ణ, ఎస్సై సుధీర్

ద్వారకాతిరుమల : ఓ భక్తుడు పోగొట్టుకున్న ట్యాబ్ ఉన్న బ్యాగ్‌ను పోలీసులు కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే సదరు భక్తుడికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన ఏశాంత్ శనివారం శ్రీవారి దర్శనార్థం ద్వారకాతిరుమలకు విచ్చేశాడు. స్వామివారి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో అతడు తన ట్యాబ్ ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. దాంతో ఎస్సై టి.సుధీర్, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ సీసీ ఫుటేజీల ఆధారంగా బ్యాగ్‌ను కనుగొన్నారు. అనంతరం బ్యాగ్‌ను, అందులోని ట్యాబ్‌ను బాదితుడు ఏశాంత్‌కు భీమడోలు సీఐ పి.కృష్ణ, ఎస్సై సుధీర్‌లు అందజేశారు.

వివాహిత ఆత్మహత్య

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న రూరల్ ఎస్ఐ, ట్రైనీ ఐపీఎస్ అధికారి జయశర్మ

ఏలూరు టౌన్: ఏలూరు రూరల్ మండలం కొమడవోలు గ్రామంలో వివాహిత శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. ఆరవల్లి నాగమణి (44) భర్త, పిల్లలతో కలిసి జీవిస్తోంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ ఎస్ఐ నాగబాబు, ట్రైనీ ఐపీఎస్ అధికారి జయశర్మ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. ఆత్మహత్యకు కారణాలేంటనే అంశంపై స్థానికులను ఆరా తీశారు.

శ్రీవారి ఆలయంలో హిజ్రాల రౌడీయిజం

- అంతరాలయంలోకి ఎందుకు పంపరంటూ హడావుడి
- క్షేత్రంలో ఒక్కో పెళ్లికి రూ. వెయ్యి నుంచి.. రూ. 5 వేలు వరకు బలవంతపు వసూళ్లు
- ఇవ్వకపోతే బెదిరింపులు, తిట్లు, అసభ్యకర ప్రవర్తనలు

ఆలయంలోంచి హడావుడి చేస్తూ బయటకు వెళ్తున్న హిజ్రాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయంలో కొందరు హిజ్రాల రౌడీయిజం రోజురోజుకు పెచ్చుమీరుతోంది. పోలీస్, దేవస్థానం అధికారులను సైతం వారు లెక్కచేయడం లేదు. దర్శనాలకు వెళ్లే సమయంలో ఆలయంలో వారి దురుసు ప్రవర్తన భక్తులను విస్తుగొలుపుతోంది. ఎవరైనా అడ్డొస్తే వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. అంతే కాదు క్షేత్రంలోని అనివేటి మండపం, పరిసర ప్రాంతాల్లో పెళ్లి చేసుకునే వారిని బెదిరించి మరీ రూ.1,000 చొప్పున వసూలు చేస్తున్నారు. అదే కల్యాణ మండపాల్లో డిమాండ్ చేసి ఒక్కో పెళ్లికి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. ఇవ్వకపోతే పెళ్లికొడుకు, పెళ్లి కూతురికి, వారి బంధువులకు శాపనార్థాలు పెట్టడం, బెదిరించడం, నోటికొచ్చిన బూతులు తిట్టడం వంటివి చేస్తున్నారు. దాంతో భీతిల్లుతున్న పెళ్లి బృందాలు ఎందుకొచ్చిన గొడవలే అని వారు అడిగింది ఇచ్చి పంపుతున్నారు.

బెదిరించి రూ.50 వేల వసూళ్లు

సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారే అనివేటి మండపాలు, ఆ పరిసర ప్రాంతాల్లో వివాహాలు జరుపుకుంటారు. ఎందుకంటే పెద్ద పెద్ద కల్యాణ మండపాలకు వేలాది రూపాయల అద్దెలు చెల్లించలేక వారు ఇక్కడ పెళ్లిళ్లు చేసుకుంటారు. అయితే కొందరు హిజ్రాలు అలాంటి వారిని కూడా వదలడం లేదు. పెళ్లి జరిగే సమయంలో వారి వద్దకు వెళ్లి బెదిరించి, శాపనార్థాలు పెట్టి, ఇష్టం వచ్చినట్టుగా బూతులు తిట్టి, అప్పటికీ వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే దౌర్జన్యాలకు పాల్పడి ఒక్కో పెళ్లి బృందం నుంచి బలవంతంగా రూ.1,000 చొప్పున వసూలు చేస్తున్నారు. కల్యాణ మండపాల్లో పెళ్లిళ్లు చేసుకునే వారి నుంచి రూ.5 వేలు చొప్పున బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి అనివేటి మండపాలు, పరిసర ప్రాంతాల్లో 50 వరకు వివాహాలు జరగగా, హిజ్రాలు వారి నుంచి రూ.50 వేల వరకూ వసూలు చేశారు.

అంతరాలయానికి పంపలేదని

శనివారం ఉదయం ఇద్దరు హిజ్రాలు, ఒక మహిళను తీసుకుని శ్రీవారి దర్శనానికని వెళ్లగా, అధికారులు వారిని ఆలయంలోకి పంపారు. అయితే అంతరాలయ దర్శనానికి పంపలేదని వారు ఆలయంలో నానా హడావుడి చేశారు. తన చాతీపై చేతులు వేసి నెట్టారంటూ అందులో ఒక హిజ్రా సిబ్బందిని భయపెట్టే ప్రయత్నం చేసింది. అయినా వారు లెక్కచేయక పోవడంతో అక్కడున్న అధికారిని నోటికొచ్చినట్టు తిట్టారు. ఇదంతా చూసిన భక్తులు విసుగుచెందారు. హిజ్రాలు ఆలయంలో ప్రవర్తించిన తీరుపై పలువురు మండిపడ్డారు.

దృష్టి సారించాలి

గతంలో ఓ సారి హిజ్రాలు క్షేత్రంలో జరిగిన ఓ వీఐపీ వివాహానికి వెళ్లి, డబ్బులు డిమాండ్ చేసి రచ్చరచ్చ చేశారు. అప్పట్లో ఈ విషయాన్ని పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. పెళ్లిళ్లకు వెళ్లి బలవంతంగా డబ్బులు వసూలు చేసే, రౌడీయిజం చేసే హిజ్రాలపై కేసులు నమోదు చేయాలని అప్పట్లో సీఐ, ఎస్సైలకు ఆదేశాలిచ్చారు. కొద్ది నెలలు మాత్రమే ఆ ఆదేశాలు సక్రమంగా అమలయ్యాయి. ప్రస్తుతం పెళ్లిళ్లు చేసుకునే వారు కొందరు హిజ్రాలు పెడుతున్న ఇబ్బందులను భరించలేక పోతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఈస్టర్ పండుగకు సన్నద్ధం

ఎన్నార్పీ అగ్రహారంలో సమాధులను అందంగా అలంకరిస్తున్న దృశ్యం

ఉండి: గుడ్‌ఫ్రైడే జరుపుకున్న క్రైస్తవ సోదరులు ఆదివారం జరిగే ఈస్టర్ పండుగ కోసం సిద్ధమవుతున్నారు. మృతిచెందిన తమ వారి సమాధులను శనివారం పరిశుభ్రంగా కడిగి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. పూలు, పండ్లు, కొవ్వొత్తులు, విద్యుత్ లైట్లతో సమాధులను అలంకరించి ఆదివారం తెల్లవారు జామున చర్చ్ నుంచి బయలుదేరి సమాధుల వద్దకు ఊరేగింపుగా వెళ్తారు. బాణసంచా కాల్పులతో, భక్తి కీర్తనలతో ఊరేగింపు నిర్వహిస్తారు. క్రైస్తవులు తమవారి సమాధుల వద్దకు వెళ్ళి ప్రార్థనలు నిర్వహిస్తారు. ఒకరినొకరు ప్రేమతో పలకరించుకుంటూ ఈస్టరు పండుగ శుభాకాంక్షలు తెలుపుతారు. అనంతరం ఉదయం చర్చిల్లో జరిగే కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రార్థనలు చేస్తారు.

ర్యాలీలకు అనుమతి లేదు

ఆకివీడు మండలంలో 144 సెక్షన్ అమలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రఘువీర విష్ణు, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

భీమవరం(ప్రకాశం చౌక్): ఆకివీడు మండలంలో హిందూ, క్రైస్తవ, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు చేపట్టే ర్యాలీలు, ఇతర కార్యక్రమాలకు అనుమతులు లేవని, 5న చలో ఆకివీడు పేరిట ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు పెట్టుకున్న సంస్థలు రద్దు చేసుకోవాలని భీమవరం డీఎస్పీ రఘువీరా విష్ణు అన్నారు. శనివారం భీమవరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆకివీడు పెద్దపేటలో ప్రస్తుతం ప్రశాంత వాతవరణం ఉందని, ర్యాలీలు ఏర్పాటు చేయడం వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉందని. అలాగే 30 పోలీసు యాక్ట్ కూడా అమల్లో ఉందన్నారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జెడ్పీటీసీలకు లక్షల్లో బకాయిలు

మంజూరుకు నోచుకోని బిల్లులు

దెందులూరు: పేరుకే జెడ్పీటీసీఎలమని.. గౌరవం వేతనం లేదని పలువురు జెడ్పీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం నుంచి ఒకరు జెడ్పీటీసీగా ఎన్నికవుతారు. జిల్లాలో 48 మంది జెడ్పీటీసీలున్నారు. ఒక్కొక్కరికి నెలకు గౌరవ వేతనంగా రూ.6000 ప్రభుత్వం కేటాయించింది. 36 నెలలుగా ఒక్కొక్కరికి సుమారు 2.18 లక్షలు రావాల్సి ఉంది. మొత్తం 48 మంది జడ్పీటీసీ సభ్యులకు కలిపి రూ. 1.03 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. ఆరు నెలలు మాత్రమే గౌరవ వేతనం మంజూరు చేశారంటున్నారు. జిల్లా పరిషత్ అధికారులు జెడ్పీటీసీ గౌరవ వేతనం బిల్లులు మంజూరుకు రెండు మూడుసార్లు ప్రభుత్వానికి పంపారని, బిల్లులకు సంబంధించి నిధులు మంజూరు కాలేదు. ఇదేనా జెడ్పీటీసీ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని అని ప్రశ్నిస్తున్నారు.

2026 సెప్టెంబర్ 30 వరకు జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ఉందని, ఇంకెప్పుడు ప్రభుత్వం గౌరవం వేతనం మంజూరు చేస్తుందని జెడ్పీటీసీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఒక్కో సంవత్సరానికి జిల్లాకు వివిధ పనుల నిమిత్తం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం ప్రజల నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులకు గౌరవం వేతనం ఎందుకు పెండింగ్‌లో పెడుతున్నారని అడుగుతున్నారు. బయటి వాళ్లు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం చాలా ఇబ్బందిగా ఉందని పలువురు జెడ్పీటీసీలు వాపోతున్నారు. జిల్లా పరిషత్ అధికారులు ఒకటికి రెండుసార్లు బిల్లులు పెట్టినా ఎందుకు మంజూరు చేయడం లేదని, పెండింగ్ ఎందుకు పెడుతున్నారని అంటున్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. తమకు అందించే గౌరవ వేతన విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదని జెడ్పీటీసీలు అంటున్నారు

ఇదేనా జెడ్పీటీసీలకు ఇచ్చే గౌరవం?

మండలంలో ప్రజల నుంచి నేరుగా ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా. చాలా బాధగా ఉంది. గౌరవం లేక, వేతనం మంజూరు చేయకపోతే ఎలా. ఇది సరైన విధానం కాదు.

– నిట్టా లీలానవకాంతం, దెందులూరు జడ్పీటీసీ

ఎంతకాలం పెండింగ్ పెడతారు?

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో జెడ్పీటీసీలు కీలకం. వారిని చిన్న చూపు చూడడం బాధగా ఉంది. గౌరవ వేతన విషయంలో పెండింగ్ పెట్టడం ఎంతవరకూ సమంజసం. ఇంకా ఎంతకాలం బిల్లులు పెండింగ్ పెడతారు.

– మండల సరస్వతి, ఏలూరు జడ్పీటీసీ

బిల్లులు మంజూరు చేయాలి

జెడ్పీటీసీ సభ్యులందరికీ పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం బిల్లులు వెంటనే మంజూరు చేయాలి. ప్రజా ప్రతినిధులు ప్రాధాన్యత అంశంగా పరిగణలో తీసుకోవాలి. గౌరవ వేతనం బిల్లులు ఏకకాలంలో మంజూరు చేయాలి.

– పి.విజయ్‌బాబు, జడ్పీ వైస్ చైర్మన్

8న మార్టేరులో కిసాన్ మేళా

డాక్టర్ కె.ఫణి కుమార్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్

ఏలూరు(టూటౌన్): ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గోదావరి మండల పరిధిలో కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏలూరు ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.ఫణి కుమార్ తెలిపారు. శనివారం ఏలూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 8న మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ మేళా నిర్వహిస్తారన్నారు. మారుతున్న వాతావరణ, వాణిజ్య పరిస్థితులు–సుస్థిర వరి వ్యవసాయం అంశంపై కిసాన్ మేళా జరగనుందన్నారు. ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విశ్వవిద్యాలయ అధికారులు, వివిధ రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు హాజరవుతారన్నారు. కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ, వివిధ ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రదర్శన శాలలను ఏర్పాటు చేస్తారన్నారు. రైతులకు నూతన వరి రకాల ప్రదర్శన, క్విజ్ పోటీ నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో కిసాన్ మేళాకు హాజరుకావాలన్నారు.

రూ.కోటితో నూతన అన్నదాన భవన నిర్మాణం

కాళ్ళ: జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన కాళ్ళకూరు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నప్రసాద వితరణ భవనాన్ని దేవస్థానం ఈవో మోకా అరుణ్ కుమార్, చైర్మన్ అడ్డాల శివరామరాజు శనివారం పరిశీలించారు. అత్యుత్తమ నాణ్యతాప్రమాణాలతో అన్నప్రసాదాలను అందించేందుకు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ భవనాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. దాతల విరాళాలు రూ.33 లక్షలు, ప్రభుత్వ నిధులు రూ.66 లక్షలు కలిపి సుమారు కోటి రూపాయలతో ఈ పనులు జరుగుతున్నాయని ఆలయ ఈవో అరుణ్ కుమార్ తెలిపారు. భగవాన్ ట్రేడర్స్ అధినేత నడింపల్లి వెంకట రామరాజు రూ.30 లక్షల ఆర్థిక సహకారంతో వంటశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత(లు) : శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త : మహేశ్వర శ్రీనివాస్, ఇ.నెం.76-3-9/2ఎ, ఆశ్రమం వీధి, భవానీపురం, విజయవాడ (అర్బన్), విద్యాధరపురం, కృష్ణాజిల్లా - 520012. డిమాండ్ నోటీసు తేది: 18-07-2019
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.15.07.2019 నాటికి రూ.24,67,114/- + తేది.16.07.2019 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-03-2026 నాటికి రూ.48,89,571.41/- + తేది.24.03.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
షెడ్యూల్ ఆస్తి వివరములు:
శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారికి చెందిన ఆస్తి: పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు ఎస్ఆర్ఓ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.427/4, 429/1 మరియు 429/7 లోని మొత్తం 340.35 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఖాళీ నివాస ప్లాట్ నెం.లు 1 మరియు 2ల యావత్తు ఆస్తి సేల్ డీడ్ నెం.2269/2016, తేది.16.07.2016 ప్రకారం శ్రీమతి కొనకళ్ళ వెంకట సత్య సరోజ, భర్త: శ్రీ కొనకళ్ళ మహేశ్వర శ్రీనివాస్ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రోడ్డు - 71'-3", దక్షిణం : అమ్మకందారు విడిచిపెట్టిన స్థలం - 43'-0", పడమర : అమ్మకందారు విడిచిపెట్టిన స్థలం - 71'-3", ఉత్తరం : ప్లాట్ నెం.3 - 43'-0".
రిజర్వు ధర : రూ.18,90,000/- ధరావత్తు : రూ.1,89,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 ఋణగ్రహీత(లు) : శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, 3వ లైను, డోర్ నెం.59ఎ-18-15, ఫన్ టైమ్స్ క్లబ్ దగ్గర, టీచర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520008. వేరొక చిరునామా: శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.22, ఎన్ఎస్ఆర్ నగర్, 5వ రోడ్డు, పంట కాలువ రోడ్డు, విజయవాడ. వేరొక చిరునామా: శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త : శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఇ.నెం.60-6-7, 3వ లైన్, సిద్దార్థ నగర్, మొగల్రాజపురం, విజయవాడ - 520008. డిమాండ్ నోటీసు తేది: 02-01-2020
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.02.01.2020 నాటికి రూ.29,50,489/- + తేది.03.01.2020 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-03-2026 నాటికి రూ.61,52,992.53 పై. + తేది.24.03.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).
షెడ్యూల్ ఆస్తి వివరములు:
శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం గారికి చెందిన ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, వట్లూరు సబ్ రిజిస్ట్రీ, పెదవేగి మండలం, దుగ్గిరాల గ్రామం మరియు పంచాయితీ, ఆర్.ఎస్.నెం.427/4, 429/1 & 429/7లో మొత్తం 464.05 చ॥గ॥లు (250.25 చ॥గ॥లు + 151.60 చ॥గ॥లు + 62.20 చ॥గ॥లు) విస్తీర్ణంలో ఫ్లాటు నెంలు.విఐపి-2, 5, 6లో గల యావధాస్తి శ్రీమతి కూచిమంచి నాగ దుర్గ శిరీష, భర్త: శ్రీనివాస సుబ్రహ్మణ్యం (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.3143/2016, తేది: 27-09-2016, ప్రకారం) ఫ్లాటు నెం.విఐపి-2లో గల 250.25 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: ఫ్లాటు నెం.విఐపి-3లో గల స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఫ్లాటు నెం.విఐపి-1లో గల స్థలం. ఫ్లాటు నెం.5లో గల 151.60 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: దిగువ తెలుపబడిన 3వ ఐటమ్‌లో గల ఫ్లాటు నెం.6, దక్షిణం: హక్కుదారు వదలిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ఫ్లాటు నెం.విఐపి-1లో గల స్థలం. ఫ్లాటు నెం.6లో గల 62.20 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: హక్కుదారు వదలిన స్థలం, దక్షిణం: హక్కుదారు వదలిన స్థలం, పడమర: పైన తెలుపబడిన 2వ ఐటమ్‌లో గల ఫ్లాటు నెం.5, ఉత్తరం: రోడ్డు. పైన తెలిపిన ఐటమ్ నెం.1 నుండి 3ల మొత్తం విస్తీర్ణం 464.05 చ॥గ॥ల నివాస ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ.26,10,000/- ధరావత్తు : రూ.2,61,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 22-04-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:06-04-2026 నుండి 21-04-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది: 23-03-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భక్తులతో పోటెత్తిన చిన వెంకన్న క్షేత్రం

నిత్య కల్యాణంలో పాల్గొన్న 104 జంటలు

శ్రీవారిని దర్శిస్తున్న భక్తులు

ద్వారకాతిరుమల: పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో చిన్న వెంకన్న క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి తరలివచ్చారు. దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. ముఖ్యంగా దర్శనం క్యూలైన్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కల్యాణకట్ట తదితర విభాగాలు భక్తులతో రద్దీగా మారాయి. 104 జంటలు శ్రీవారి నిత్యార్జిత కల్యాణంలో పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇదిలా ఉంటే అనివేటి మండపంలో పలు భజనమండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు చూపరులను అలరించాయి. సాయంత్రం వరకు క్షేత్రం భక్తుల రద్దీ కొనసాగింది.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రమాదంలో మృతి చెందిన శ్రీను మృతదేహాన్ని పరిశీలిస్తున్న రూరల్ ఎస్ఐ రాంబాబు

కైకలూరు: అతి వే